ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 18.04.2025 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. వక్ఫ్ సవరణ చట్టంపై ఆందోళనల సందర్భంగా హింసాత్మక సంఘటనలు జరిగిన పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని ముర్షిదాబాద్ లో జాతీయ మహిళా కమిషన్ ఈ రోజు నుండి విచారణ జరుపుతుంది.
2. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాద నిరోధక కార్యకలాపాల కోసం ప్రత్యేక కోబ్రా బెటాలియన్‌ను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్టు కేంద్ర రిజర్వ్ పోలీసు దళం ప్రకటించింది.
3. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు ఈరోజు గుడ్ ఫ్రైడేను పాటిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సందర్భంగా ఏసు క్రీస్తు త్యాగాన్ని గుర్తు చేశారు.
4. ఐపీఎల్ టి20 క్రికెట్ పోటీల్లో భాగంగా ఈరోజు బెంగుళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగే మ్యాచ్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య పోటీ ఉంటుంది.

---------------------

**NCW - NHRC – KOLKATA**

వక్ఫ్ సవరణ చట్టంపై ఆందోళనల సందర్భంగా హింసాత్మక సంఘటనలు జరిగిన

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని ముర్షిదాబాద్ లో జాతీయ మహిళా కమిషన్ ఈ రోజు నుండి విచారణ జరుపుతుంది. ఘర్షణలు జరిగిన ముర్షిదాబాద్, మాల్డా ప్రాంతాల్లో కమిషన్ మూడు రోజుల పాటు పర్యటిస్తుంది. కమిషన్ అధ్యక్షురాలు విజయ రహత్కర్ ఈ విచారణ బృందానికి నేతృత్వం వహిస్తారు. బృందం నిన్న సాయంత్రమే కోల్ కతా చేరుకుంది. ఘర్షణలు జరిగిన ప్రాంతాల్లో మహిళల ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు కమిషన్ ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తుందని విజయ రహత్కర్ పేర్కొన్నారు. బాధితులను నేరుగా విచా ంచి వారి అనుభవాలను రికార్డు చేస్తామని ఆమె చెప్పారు. అవసరమైన రక్షణ, పునరావాస చర్యల కోసం అధికార వర్గాలకు ప్రతిపాదనలు అందజేస్తామని ఆమె వివరించారు. ఇదిలా ఉండగా ఘర్షణల కారణంగా నిరాశ్రాయులైన శరణార్థుల శిబిరాన్ని మాల్డాలో జాతీయ మానవ హక్కుల కమిషన్ ఈ రోజు సందర్శిస్తుంది. ఈ నెల 11వ తేదీన జరిగిన ఘర్షణల్లో ముగ్గురు మరణించగా పలువురికి గాయాలయ్యాయి. అనేక కుటుంబాలు జార్ఖండ్ లోని పాకూర్ జిల్లాకు వలస వెళ్లాయి. మిగతా వారు మాల్డాలోని శిభిరంలో తలదాచుకుంటున్నారు.

**NSD**

-------------------------

**Calcutta High Court**

ముర్షిదాబాద్ జిల్లాలో వక్ఫ్ చట్టంపై నిరసనల సందర్భంగా జరిగిన హింసాత్మక ఘటనల కారణంగా నిర్వాసితులైన వ్యక్తుల గుర్తింపు, పునరావాసం కోసం ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేయాలని కలకత్తా హైకోర్టు ఆదేశించింది. ముగ్గురు సభ్యుల కమిటీలో రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శితో

పాటు జాతీయ మానవ హక్కుల కమిషన్, పశ్చిమ బెంగాల్ మానవ హక్కుల కమిషన్‌ల నుంచి ఒక్కో అధికారి ఉంటారని కోర్టు పేర్కొంది. వారు తమ నివేదికను వచ్చే నెల 15లోగా సమర్పించాలని సూచించింది.

**NSD**

--------------------------

**CRPF -COBRA**

జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాద నిరోధక కార్యకలాపాల కోసం ప్రత్యేక కోబ్రా బెటాలియన్‌ను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్టు కేంద్ర రిజర్వ్ పోలీసు దళం ప్రకటించింది. CRPF డైరెక్టర్ జనరల్ జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్ మధ్యప్రదేశ్‌లోని నీముచ్ జిల్లాలో నిన్న కేంద్ర రిజర్వ్ పోలీసు బలగాల 86వ రైజింగ్ డే వేడుకల్లో ఈ విషయం వెల్లడించారు. నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాల్లో కార్యకలాపాలను చేపట్టేందుకు పారామిలటరీ బలగాల్లో జంగిల్ వార్‌ఫేర్ యూనిట్‌ను ఏర్పాటు చేసిన 17 సంవత్సరాల తర్వాత సి ఆర్ పీ ఎఫ్ ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు కొత్త కమాండో బెటాలియన్ ఫర్ రిజల్యూట్ యాక్షన్ (కోబ్రా)ను ఏర్పాటు చేస్తున్నట్టు సి ఆర్ పీ ఎఫ్ డైరెక్టర్ జనరల్ తెలిపారు. కొత్త యూనిట్ జమ్మూ కాశ్మీర్‌లో CRPF కార్యకలాపాలను బలోపేతం చేస్తుందని ఆయన చెప్పారు. ఇటీవల అనేక ఉగ్రవాద సంఘటనలు ఎదురైన జమ్మూ ప్రాంతంతో సహా అటవీ ప్రాంతాలలో ఉగ్రవాద నిరోధక చర్యలపై ఈ దళం దృష్టి పెడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇది 11వ కోబ్రా బెటాలియన్. 2023 సంవత్సరంలో కొన్ని కోబ్రా బలగాలను శిక్షణ నిమిత్తం కాశ్మీర్ లోయకు పంపారు.

కానీ వాటిని ఎటువంటి చర్యల కోసం ఉపయోగించలేదు. ప్రస్తుతం సాధారణ CRPF యూనిట్లు, ప్రత్యేక కమాండో యూనిట్ 'కశ్మీర్ వ్యాలీ క్విక్ యాక్షన్ టీమ్ (QAT)' కాశ్మీర్ లోయలో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను చేపట్టాయి.

**NSD**

--------------------------

**Gangster Harpreet Singh**

పంజాబ్‌లో 14 ఉగ్రవాద దాడులకు కుట్ర పన్నినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న గ్యాంగ్‌స్టర్ హర్‌ప్రీత్ సింగ్ అలియాస్ హ్యాపీ పాసియాను అమెరికాలోని ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. భారతదేశ ప్రధాన ఉగ్రవాద నిరోధక సంస్థ, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (NIA) కూడా అతని కోసం గాలిస్తోంది. ఈ సంవత్సరం ప్రారంభంలో చండీగఢ్‌లోని ఒక ఇల్లు, పంజాబ్‌లోని పోలీస్ స్టేషన్‌లపై గ్రెనేడ్ దాడులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పాసియాపై జాతీయ దర్యాప్తు సంస్థ NIA 5 లక్షల రూపాయల రివార్డును ప్రకటించింది.

**NSD**

--------------------------

**India asks Pakistan**

నిందితుల్ని రక్షించే ధోరణికి పాకిస్తాన్ స్వస్తి పలకాలని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు. ముంబై ఉగ్రదాడుల్లో నిందితులైన వారిని శిక్షించాలని ఆయన కోరారు. ముంబై ఉగ్రవాద దాడులకు పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న తహవూర్ రాణా కేసుకు సంబంధించి

మాట్లాడుతూ... ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రమన్న పేరును తుడిచిపెట్టడం పాకిస్తాన్ కు సాధ్యం కాదని ఆయన అన్నారు.

**--------- బైట్ రణధీర్ జైశ్వాల్ -----------**

పరారీలో ఉన్న వజ్రాల వ్యాపారి మేహుల్ చోకీ భారతదేశానికి రప్పించేందుకు బెల్జియం ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించారు.

**NSD**

-------------------------

**BREAK**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-------------------

**Good Friday**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు ఈరోజు గుడ్ ఫ్రైడేను పాటిస్తున్నారు. ఇది క్రైస్తవ క్యాలెండర్‌లో అత్యంత పవిత్రమైన రోజులలో ఒకటి. కల్వరిలో యేసుక్రీస్తుకు సిలువ వేసిన సందర్భంగా గుడ్ ఫ్రైడే సంతాపం, ఆత్మ పరిశీలన, ఆధ్యాత్మిక భక్తిభావంతో కూడిన రోజుగా పాటిస్తారు.

**NSD**

-------------------------

**PM GOOD FRIDAY**

గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యేసుక్రీస్తు త్యాగాన్ని గుర్తుచేశారు. దయ, కరుణను గుడ్ ఫ్రై డే ప్రేరేపిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎల్లప్పుడూ విశాల హృదయంతో ఉండటానికి ఈ రోజు స్ఫూర్తి కలిగిస్తుందని మోదీ పేర్కొన్నారు.

**NSD**

--------------------------

**World Heritage Day**

ఈరోజు ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. చారిత్రక కట్టడాలు, ప్రాంతాల అంతర్జాతీయ దినోత్సవంగా దీనిని పాటిస్తారు. సంఘర్షణలు, ప్రకృతి విపత్తుల నుంచి వారసత్వ కట్టడాలను కాపాడుకోవడం ఈ ఏడాది ఇతివృత్తం. వారసత్వం, సంస్కృతి పరిరక్షణ లక్ష్యంగా ప్రతి ఏడాది ఏప్రిల్ 18వ తేదీన వారసత్వ దినోత్సవాన్ని జరుపుకుంటారు. భారతదేశంలో 43 ప్రాంతాలు వరల్డ్ హెరిటేజ్ జాబితాలో చోటు దక్కించుకున్నాయి. మరో 62 యునెస్కో జాబితా పరిశీలనలో ఉన్నాయి. 1983లో ఆగ్రా కోట, తదనంతరం తాజ్ మహల్, అజంతా ఎల్లోరా గుహలు ఈ గుర్తింపును పొందాయి. తాజాగా అస్సాంలోని అహోం రాజ వంశీకులకు చెందిన సమాధులకు ఈ గుర్తింపు లభించింది. ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఈ రోజు దేశంలోని వివిధ కట్టడాలు, ప్రాంతాలకు ఉచిత ప్రవేశాన్ని కల్పిస్తోంది.

**NSD**

--------------------------

**PM GITA UNESCO**

యునెస్కో ప్రపంచ జ్ఞాపకాల రికార్డులో భగవద్గీతను, నాట్య శాస్త్రాన్ని చేర్చడంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ కూర్పును భారతీయ సంస్కృతికి లభించిన ప్రపంచ స్థాయి గుర్తింపుగా సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. శతాబ్దాలుగా నాగరికతను, అవగాహనను, భగవద్గీత, నాట్య శాస్త్రం ప్రభావితం చేశాయని, అవి ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తూనే ఉంటాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

**NSD**

-------------------------

**PM BOOK LAUNCH**

సంస్కృతిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలోచనలు, ప్రసంగాలతో కూడిన 'సంస్కృతి కా పాంచ్వా అధ్యాయ్' అనే గ్రంథాన్ని ఈరోజు న్యూఢిల్లీలో ఆవిష్కరిస్తారు. ఈ గ్రంథం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలు, సాంస్కృతిక వారసత్వాన్ని వివరిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వివిధ సందర్భాలలో చేసిన ప్రసంగాల సంకలనం. ఈ గ్రంథాన్ని జునా అఖాడా అధిపతి ఆచార్య మహామండలేశ్వర్ పూజ్య స్వామి అవధేశానంద గిరి మహారాజ్ అధికారికంగా ఆవిష్కరిస్తారు. ఈ గ్రంథానికి ముందుమాటను రామ్ బహదూర్ రాయ్ రాశారు. డాక్టర్ ప్రభాత్ ఓజా సంకలనం చేశారు. ఈ గ్రంథాన్ని ప్రభాత్ ప్రకాశన్ సంస్థ ప్రచురించింది.

**NSD**

-------------------------

**Maharashtra**

జాతీయ విద్యా విధానం- NEP 2020కి అనుగుణంగా మరాఠీ, ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో ఒకటి నుండి ఐదవ తరగతి వరకు హిందీ తప్పనిసరి మూడవ భాషగా ఉంటుందని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం ఈ పాఠశాలల్లో ఒకటి నుండి 4 తరగతుల వరకు మరాఠీ, ఇంగ్లీష్ మాత్రమే తప్పనిసరి.

**NSD**

-------------------------

**IPL**

ఐపీఎల్ టి20 క్రికెట్ పోటీల్లో భాగంగా ఈరోజు బెంగుళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగే మ్యాచ్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య పోటీ ఉంటుంది. నిన్న రాత్రి ముంబై వాంఖెడే స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ జట్టు, సన్ రైజర్స్ హైదరాబాద్ ను నాలుగు వికెట్ల తేడాతో ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 162 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో భాగంగా ముంబై ఇండియన్స్ జట్టు 6 వికెట్లు కోల్పోయి 18.1 ఓవర్లలో లక్ష్యాన్ని చేదించింది.

**NSD**

-------------------------

**ఎండ్**

ఆకాశవాణి జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి ఒంటి గంటా 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

---------------

**VISHNU** **MP-I**
**18.04.2025**

**NCW - NHRC - KOLKATA**

National Commission for Women (NCW) Chairperson Vijaya Rahatkar arrived in Kolkata last evening to lead an inquiry into the recent violence in Murshidabad following protests against the Waqf (Amendment) Act 2025. Rahatkar, who is part of the probe committee constituted by the NCW, will visit affected areas, including Malda and Murshidabad, over the next three days. While speaking to reporters, she said her visit aims to boost the morale of women who have been left traumatised by the communal unrest. The NCW team plans to interact directly with the victims, document their experiences, and recommend necessary protection and rehabilitation measures to the authorities.

Meanwhile, a team from the National Human Rights Commission (NHRC) is set to visit a refugee camp in Malda today. The visit comes in the wake of violence that erupted on April 11 during protests against the Waqf (Amendment) Act, which resulted in the deaths of three people, injuries to several others, and widespread property damage. Several families have been displaced, with many migrating to Jharkhand's Pakur district, while others have taken refuge in relief camps set up in Malda.

**<><><> REETU/NET/0746 HRS**

**VISHNU** **MP-I**
**18.04.2025**
**PM BOOK LAUNCH**

A compiled book on Prime Minister Narendra Modi's thoughts and speeches on culture titled Sanskriti Ka Paanchva Adhyay will be released in New Delhi today. The book is a curated collection of speeches by Prime Minister Modi delivered on various occasions, highlighting Indian culture, traditions, spiritual values, and cultural heritage. The book will be formally released by Head of the Juna Akhara, Acharya Mahamandaleshwar Pujya Swami Avdheshanand Giri Maharaj. The foreword of the book is written by Ram Bahadur Rai and the compilation has been done by Dr. Prabhat Ojha. The book has been published by Prabhat Prakashan.

**<><><> BHANU/0753 HRS**

**Calcutta High Court**
The Calcutta High Court has directed the formation of a three-member committee for the identification and rehabilitation of people displaced by the violence which took place during the protests over the Waqf Act in Murshidabad district. The court said that the three-member committee will consist of an official each from the National Human Rights Commission and the West Bengal Human Rights Commission, besides the member secretary of the State Legal Services Authority. They will have to submit their report by May 15, 2025.

**Maharashtra**
The Maharashtra government has announced that Hindi will be a compulsory third language from Classes I to V in Marathi and English medium schools, in line with the National Education Policy, NEP 2020. Currently, only Marathi and English are mandatory from Classes I to IV in these schools.

**Gangster Harpreet Singh**
Wanted gangster Harpreet Singh, alias Happy Passia, who reportedly plotted 14 terrorist attacks in Punjab, has been detained by Immigration and Customs Enforcement in the US. He was also wanted by India's premier anti-terror body, the National Investigation Agency (NIA). Earlier this year, NIA had announced a reward of 5 lakh rupees on Passia over his alleged involvement in grenade attacks on a house in Chandigarh and police stations in Punjab.

Passia, a close associate of Pakistan-based gangster-turned-terrorist Harvinder Singh Sandhu, alias Rinda, has been involved in several terrorist activities in Punjab.

**Good Friday**
Christians across the globe are observing Good Friday today- one of the most solemn and sacred days in the Christian calendar. Marking the crucifixion and death of Jesus Christ at Calvary, Good Friday is a day of mourning, reflection, and spiritual devotion.

**SANT DP-I**
**18.04.2025**
**PM GITA UNESCO**

Prime Minister Narendra Modi has hailed the inclusion of the Gita and Natyashastra in UNESCO's Memory of the World Register. In a social media post, Mr Modi said it is a global recognition of India's timeless wisdom and rich culture. He added that the Gita and Natyashastra have nurtured civilisation, and consciousness for centuries and their insights continue to inspire the world.

**BHANU/1048**

**SANT DP-I**
**18.04.2025**
**REV. PM GOOD FRIDAY**

On the occasion of Good Friday, Prime Minister Narendra Modi today remembered the sacrifice of Jesus Christ. In a social media post the Prime Minister wrote that the day inspires us to cherish kindness, compassion and always be large hearted.

**BHANU/1014**

**IPL T20 CRICKET**

In the IPL T20 Cricket, Mumbai Indians defeated Sunrisers Hyderabad by four wickets at the Wankhede Stadium in Mumbai, last night. Chasing the target of 163 runs, Mumbai reached 166, with the loss of six wickets in 18.1 overs. A composed knock by all-rounder Will Jacks, 36 runs off 26 balls, along with a blistering cameo from skipper Hardik Pandya, 21 off just 9 balls, guided the hosts to victory with nine balls to spare.

Earlier, after being put in to bat, Sunrisers Hyderabad posted 162 for 5 in their allotted 20 overs, with Abhishek Sharma top-scoring with 40 runs. Jacks also impressed with the ball, taking two wickets, and was named Player of the Match for his all-round performance.

Today, Royal Challengers Bengaluru (RCB) will face Punjab Kings at

the M. Chinnaswamy Stadium in Bengaluru. The match is scheduled to begin at 7:30 PM. Both RCB and Punjab currently have 8 points from 6 matches. However, RCB sits third on the points table, one spot above Punjab, due to a superior net run rate.

**India asks Pakistan**

The External Affairs Ministry has said there is a possibility of resumption of the Kailash Mansarovar Yatra soon. Replying to a question during media briefing in New Delhi, External Affairs Ministry spokesperson Randhir Jaiswal said that the Ministry  will soon issue a notice for the public on the Kailash Mansarovar Yatra. On the issue of resumptiom of direct air services between India and China, Mr Jaiswal said that in principle, both countries have agreed  to resume flight services. He added that the technical teams on both sides are looking into the technical arrangements for the flight services to resume. He said, the two civil aviation authorities have met and are discussing the relevant modalities, including the updated framework.